# నియోజకవర్గంలో జారుకుంటున్న.. వైసిపి ద్వితీయ శ్రేణి...!

: ముక్కుమ్ముడిగా రాజీనామాలకు సిద్దమైన పలువురు ప్రజాప్రతినిధులు

: తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పావులు కదుపుతున్న వైసిపి నేతలు

: గెలుపుతో పాటు మెజార్టీ లక్ష్యంగా దూసుకెల్తున్న టిడిపి

: ఆలస్యంగా గుర్తించిన రాష్ట్ర వైసిపి ఆదిష్టానం

: వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు తెలుగుదేశం పార్టీ చేరికలకు కసరత్తు




**ఆత్మకూరు మార్చి5,ప్రభాతవార్త:** మరో 12 రోజులో ఎన్నికల షెడుల్డ్ జాబిత విడుదల రానున్న నేపధ్యంలో నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ అభ్యర్థుల వైసిపి, తెలుగుదేశం పార్టీ నేతలు పోటాపోటీగా ఇది వరకు కొనసాగింది. అయితే గత వారం రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా బుడ్డా రాజశేఖరరెడ్డి పేరు ప్రకటించడం జరిగింది. అయితే వైసిపి పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి జాబితా అధికారికంగా ఇంత వరకు రాకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీలో నుంచి నెమ్మదిగా జారుకునేందుకు కసరత్తు మొదలు పెట్టారు. శ్రీశైలం నియోజకవర్గంలో వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు, అధికార పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించేందుకు టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డితో రాజకీయ చర్చలు రహస్యంగా అధికార పార్టీ నేతలు జోరుగా కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం, వైసిపి పార్టీల నేతల మధ్యలో హోరాహోరిగా రాజకీయ చర్చలు కొనసాగిస్తున్నారు. మరో వైపు అత్యదికంగా ఓటు బ్యాంకు ఉన్న సామాజిక వర్గాలపైన పట్టు సాధించడం నియోజకవర్గంలో మరో చర్చ కొనసాగుతుంది. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో ఓ సామాజిక వర్గానికి చెందిన నాయకులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు రెండు పార్టీల నేతలు రాజకీయాలను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వాతవరణం కోసం ఎదురుచూస్తున్న నేతలకు నిద్ర పట్టడం లేదు. నియోజకవర్గంలో ఒక వైపు ద్వితీయ శ్రేణి అధికార పార్టీ నాయకులు జారుకుంటున్నప్పటికి మరో వైపు బుజ్జగింపులు చేస్తూ పార్టీ కోసం పాటు పడుతున్న అధికార పార్టీ నేతలకు ఏమి చేయాలనో దిక్కుతోచడం లేదు. ఒకేసారి ముక్కుముడిగా రాజీనామాలకు సిద్దమవుతున్న పలువురు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పావులు కలుపుతున్న వైసిపి నేతలు అని చెప్పవచ్చు. శ్రీశైలం నియోజకవర్గంలో తాజా రాజకీయాల దృష్ట్య అతి త్వరలోనే భారీ చేరికలు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు మండలంలో నలుగురు గ్రామ సర్పంచ్‌లు, 7మంది ఎంపిటిసిలు తెలుగుదేశం పార్టీ వైపు జారుకునేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. వైసిపి ప్రజాప్రతినిధికి తలపోటుగా మారిన చేరికల వ్యవహారం అన్ని చెప్పవచ్చు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలతో కలసి మెలసి పోతూ వారి సమస్యలను తెలుసుకుంటూ అదికార పార్టీ దీటుగా రాబోయో ఎన్నికల్లో గెలుపుతో పాటు మెజార్టీయే లక్ష్యంగా దూసుకపోతున్న మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి వైసిపి ద్వితీయ శ్రేణి న్యాయకత్వం ఊపిరి పోయనుంది. అతి త్వరలోనే నియోజకవర ్గంలో భారీ చేరికలు కొనసాగించడం మొదలవుతుందని వైసిపి పార్టీలోనే చర్చలు కొనసాగస్తున్నారు. నియోజకవర్గంలో గత మూడు రోజుల క్రితం జరిగిన ఓ సామాజిక వర్గానికి చెందిన నూతన భవనం ప్రారంబోత్సవం కార్యక్రమానికి అనుకునంత సామాజిక వర్గం అక్కడికి రాకపోవడంతో నాయకులపై మండిపాటుకు గురైన్నట్లు పట్టణంలో జోరుగా చర్చకొనసాగుతుంది. రోజు రోజుకు మారుతున్న రాజకీయాల నేపద్యంలో వైసిపి అధికార పార్టీ నేతకు నమ్ముకున్న వాలే వెన్నుపోటు రాజకీయాలు చేసే విదంగా వ్యూహం కొనసాగిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, టిడిపి పార్టీలోకి భారీ చేరికలు కొనసాగించేందుకు రంగం సిద్దం చేసుకున్నారు.

# కోడుమూరు వైసీపీకి పాతర వేస్తాం

- ఇక్కడ వర్గాలకు తావుండదు - టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డి
- వైసీపీ ఇంచార్జు నుంచి పలకరింపు లేకనే పార్టీని వీడాం..!



**కోడుమూరు,మార్చి 5, ప్రభాతవార్త :** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోడుమూరు నియోజకవర్గంలో అభివృద్ధి ఆటకెక్కిందని,వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి పాతర వేస్తామని జిల్లా టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలలోని వైసీపీ,సిపిఐ,ఆర్యవైశ్యుల సంఘం నుంచి భారీగా టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో గత ఐదేళ్లల్లో అభివృద్ధి,రైతుల సమస్యలపై ఏ మాత్రం పట్టించుకోక పోయ్యారన్నారు. వైసీపీలో ఉన్న వర్గ పోరు రాజకీయాలు తెలుగుదేశం పార్టీలో ఉండవని, ఇక్కడ అంతా తెలుగుదేశం పార్టీ కుటుంబం సభ్యులుగానే అందరూ కలిసిమెలసి ఉండే సాంప్రదాయం ఉంటుందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీగా గెలిపించాలని కోరారు. ఇక్కడ పెత్తనం సాగించే సంప్రాదాయాలు కూడా ఉండవని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోవడమే తెలుగుదేశం పార్టీ కుటుంబాల ధ్యేయమన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం,యువగళం నేత నారా లోకేష్‌నాయుడు నేతృత్వంలో వచ్చే ఎన్నికల్లో కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అరచకాలు,అల్లర్లు సృష్టించి ఎన్నికల్లో గెలవాలనే దోరణికి దిగితే వాటిని ఎదుర్కొనేందుకు టీడీపీ,జనసేన సేవకులు సిద్దంగా ఉంటారని గుర్తు చేశారు.

**కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ పలకరింపు లేకనే పార్టీని వీడాం :** కోడుమూరు అసెంబ్లీ వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ నుంచి తమకు ఎలాంటి పలకరింపు లేకనే తామంతా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరామని బలరామ్,కౌలుట్ల,వర్కూరు గిడ్డయ్యలు,పులకుర్తి ఇమ్మానియల్ అన్నారు. అంతే గాక జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షులు లింగం బాలక్రిష్ణయ్య,సిపిఐ నాయకులు ఎరుకలచెరువు రాముడు,బ్రీటీష్ రాముడు,కోడుమూరు పెద్దబోయ వీధికి చెందిన మహిళలు భారీగా టీడీపీలోకి చేరారు. ముందుగా వారంతా కోడుమూరు కోట్ల సర్కిల్ దగ్గర భారీగా బాణ సంచాలు పేలుస్తూ జై బాబు,జైజై బాబు అంటూ విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వం వర్ధిలాల్లి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసుకుంటూ ఇక్కడ నుంచి పది వాహనాలల్లో జిల్లా టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి బయల్దేరి వెళ్లారు.

# కర్నూలులో వైసీపీ జెండా ఎగురవేస్తా..!

(మొదటి పేజీ తరువాయి ) :

తెలుసునని నన్ను గెలిపిస్తే కర్నూలును అభివృద్ధి పథంలో తీసుకుపోతానని తెలిపారు. **మా మధ్య ఎటువంటి వర్గ విభేధాలు లేవు :** ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్,మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వీరు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్,మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇక్కడ హాఫీజ్ ఖాన్ వర్గమని,ఎస్వీ మోహన్‌రెడ్డి వర్గమని ఏమిలేవని కేవలం ఉన్నది ఒకే ఒక వర్గం జగన్‌మోహన్‌రెడ్డి వర్గమేనని ఈ విషయం ప్రతి కార్యకర్త,నాయకులు గమనించి ప్రస్తుతం వైసీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న ఇంతియాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని కార్యకర్తల ముందు తెలిపారు.ఉన్నత విద్యావంతుడైనటువంటి రిటైర్డ్ కలెక్టర్ ఇంతియాజ్ గారిని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని నాయకులు తెలిపారు.

# నల్లమలలో పెద్దపులి.. ఆపరేషన్ ఫలించింది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** బిఎన్.మూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏకోటూరిజంలో పెద్దపులి ఆపరేషన్‌పై విలేకరులతో తెలిపిన వివరాలు 50 ట్రాప్ కెమెరాలు, 2డ్రోన్ కెమెరాలతో మహరాష్ట్రకు చెందిన రిస్క్యు ఆపరేషన్ టీమ్‌ను పిలిపించి ఆన్వేషణ కొనసాగించడం జరిగిందని వివరించారు. మంగళవారం తెల్లవారుజామున కొత్తపల్లి బీట్ సమీపంలో ఉచ్చులో పడిన పెద్దపులిని సాద్వీనం చేసుకోని బైర్లూటిలోకి వన్యప్రాని సంరక్షణ వైద్య కేంద్రానికి తరలించడం జరిగిందని తెలియజేశారు. పెద్దపులి ఆరోగ్య జాగ్రత్తలపై వైద్యాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించే విదంగా చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. దాదాపుగా 50మంది సిబ్బందితో కలసి గత పది రోజుల నుంచి రిస్క్యు ఆపరేషన్ కొనసాగించడం జరిగిందన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఇదే మొదటి సారిగా ప్రాణాలతో ఓ పెద్దపులిని సంరక్షణ చేయడం జరిగిందని వివరించారు. పెద్దపులి కోలుకున్న తర్వాత 10 రోజుల వరకు మంచి వైద్య చికిత్స అందించి తిరిగి అడవిలోనే వదిలిపెట్టే విదంగా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వన్యప్రానుల సంరక్షణపై అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని అన్నారు. అడవికి సమీపంలోని గ్రామాలలో వన్యప్రానులను వేటాడి చంపితే అటవీ హాక్కు చట్టాల క్రింద కఠినమైన కేసులు నమోదు చేసి శిక్ష అర్హులుగా వేటు తప్పదని వ్యవహరించారు. ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో వన్యప్రానులను వేటాడే వేటగాళ్ళపై అటవీశాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని తెలియజేశారు. త్వరలోనే అనుమానం ఉన్న వ్యక్తులపై అటవీశాఖ నిబందనల మేరకు ప్రత్యేక రిస్క్యు టీమ్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకునే విదంగా కార్యచరణ రూపోందించామని వివరించారు. ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ ఆలెన్‌చాంగ్ టేరాన్, ఆత్మకూరు రేంజర్ పట్టాబి, నాగులూటి రేంజర్ దొరస్వామి, బైర్లూటి రేంజర్ సుబాష్, స్క్వాడ్ రేంజర్ శ్రీకాంత్, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# " రేషన్ బండి .. ఇంటికి రాదండీ ..!"

**(మొదటి పేజీ తరువాయి ) :** వద్దకు తిరుగుతూ నిత్యావసర సరుకులు తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు. అది కూడా డీలర్లకు వీలైన సమయంలో మాత్రమే సరుకుల పంపిణీ చేపడుతున్నారని, దీంతో ఏ సమయంలో వెళ్లాలో తెలియక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నట్లు రేషన్ కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు డీలర్లు కేటాయించిన కార్డులకు బియ్యం, చక్కెర, కందిబేడలు తదితర నిత్యావసరాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. లబ్ధిదారులకు కేవలం బియ్యం మాత్రం పంపణీ చేసి మిగిలిన వాటిని పక్కదారిలో తరలిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 44చౌక దుకాణాలు వుండగా 16,120మంది తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు వున్నారు. మండలంలో ఇంటింటి రేషన్ పంపిణీ అమలు కోసం ప్రభుత్వం 10రేషన్ పంపిణీ వాహనాలు, 10మంది ఎండియూ ఆపరేటర్లను నియమించింది. వీరికి నెలనెలా జీతాలు, ఖర్చులు అందిస్తున్నా అనేక గ్రామాల్లో లబ్ధిదారులకు ఇంటింటికీ రేషన్ అందక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మండలకేంద్రమైన కొలిమిగుండ్లతో పాటు మీర్జాపురం, రాఘవరాజుపల్లె, చింతలాయపల్లె, మధనంతపురం తదితర అనేక గ్రామాల్లో రేషన్ పంపిణీ వాహనాలు ఇంటింటికీ తిరగడంలేదు. దీంతో లబ్ధిదారులు రోజుల తరబడి వేచి చూస్తూ చౌక దుకాణాల వద్ద నిత్యావసర సరుకులు తెచ్చుకుంటున్నారు. అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్నచందంగా .. ప్రభుత్వం అన్ని వ్యవస్థలు ఏర్పాటుచేసినా కేవలం అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా ఇంటింటికీ రేషన్ అందకపోవండంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. మీర్జాపురం, కొలిమిగుండ్ల తదితర గ్రామాల్లో రేషన్ దుకాణాలకు వెళ్లే లబ్ధిదారులకు కేజీ నుండి, కేజీన్నర వరకు బియ్యం తక్కువగా ఇస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. బియ్యం మినహా మిగిలిన నిత్యావసర సరుకులు సైతం నెలానెలా సక్రమంగా అందించడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమని అడిగినా పలితం లేకుండా పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఉన్నతాదికారులు చర్యలు తీసుకొని ప్రజా ప ంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టాలని లబ్ధిదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి ) :

ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఎన్నికల విధులకు ఎలాంటి మినహాయింపులు ఉండవని అధికారులకు అప్పగించిన పనుల్లో ఏమాత్రం అలక్ష్యం చేసినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు నిర్వర్థించాల్సిన పనులపై శ్రద్ధ పెట్టడంతో పాటు ప్రధానంగా ఈవిఎం, వివి ప్యాట్లు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌ల పనితీరు మాక్ పోలింగ్, ఓటర్ల జాబిత తదితర పనుల నిర్వహణకు పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా తెలుసుకొని సంసిద్ధులై ఉండాలన్నారు. సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్ల మ్యాపింగ్ చేసి ప్రతిపాదనలు ఉంటే వెంటనే సమర్పించాలని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను కలెక్టరు అదేశించారు. నంద్యాలో 5, డోన్‌లో 2, శ్రీశైలంలో 1, బనగానపల్లెలో ఒక పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధికరణకు ప్రతిపాదనలు ఇస్తే ఎన్నికల కమిషన్‌కు నివేదిస్తామని కలెక్టరు తెలిపారు. సమయం తక్కువగా ఉందని అన్ని పోలింగ్ కేంద్రాలు, స్వయంగా తనిఖీచేసి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలని అన్ని మండలాల తహాశీల్దార్‌లను కలెక్టరు అదేశించారు.

# శ్రీశైల మల్లన్న చెంత.. భక్త జనసంద్రం..!

(మొదటి పేజీ తరువాయి ) :

క్యూలైన్లన్ని భక్త సంద్రంతో కిటకిటాలాడుతున్నాయి.అన్న ప్రసాద వితరణ క్షేత్రంలో ఉన్న సత్రాలు,దేవస్థానం అన్నపూర్ణ భవనం,దాతలచే అన్నప్రసాద వితరణ నిరంతరం జరుగుతూనే ఉనా ్నయి.ఈక్రమంలోనే సూదూర ప్రాంతాల నుండి వచ్చిన వాహనాలకు పార్కింగ్ స్థలాలు,పుర వీధుల్లో పారిశుధ్యం,శౌచలయాలు,నిరంతర మంచినీటి సరఫరా,చలువ పందిళ్లు,భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో ఉచితంగా భక్తులు తిరిగేందుకు 10 బస్సులు,తదితర వంటి వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి ఏర్పాట్లు చేసారు.భక్తులను అలరించేందుకు ప్రతి రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.ప్రతి భక్తుడికి అవసరమైనన్ని లడ్డు ప్రసాదాలను దేవస్థానం అందుబాటులో ఉంచుతుంది.ఈక్రమంలోనే జిల్లా అదికారం యంత్రాంగం,దేవస్థానం సిబ్బందిని దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు విధుల్లో అప్రమత్తం చేస్తున్నారు.

# ఎస్ఎస్ఏ ఎపిసీ అకస్మిక తనిఖీ..

- పలు పాఠశాలలు సందర్శన..టీచర్ల పనితీరుపై ఆరా..

**కోసిగి, మార్చి 5, ప్రభాతవార్త :** జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ విజయజ్యోతి మంగళవారం కోసిగిలోని పలు పాఠశాలలు తనిఖీ చేసి టీచర్ల పనితీరుపై ఆరా తీసారు.. ఈ సందర్భంగా ఎంఈవో మొయినుద్దీన్‌తో కలసి ఎపీసీ విజయజ్యోతి కస్తూరీబాగాంధీ, రంగప్పగట్టు పాఠశాల, డిబెలగల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసారు.. కోసిగిలోని కస్తూరీబాగాంధీ బాలికల పాఠశాలలో తయారు చేస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు.. ముఖ్యంగా ఆహారంతో పాటు అందిస్తున్న అరటిపండ్లను, ఇతర తినుబండాలను తనిఖీ చేసారు.. పాఠశాలలో బాలికలను సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు.. ఇక మండలంలో టీచర్ల పనితీరుపై ఆరా తీసారు.. సక్రమంగా విధులకు హాజరవుతున్నారా లేదా..అంటూ ఎంఈవోను అడిగి తెలుసుకున్నారు.. ముఖ్యంగా రానున్న ఎన్నికలకు సంబందించి పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాల గురించి ఎఈ రంగనాయకులను అడిగి తెలుసుకున్నారు.. అంతేకాక పలు పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనుల పురోగతిని పరిశీలించి పనులు సంపూర్తిగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎంఈవోతో పాటు కస్తూరీబాగాంధీ ప్రిన్సిపల్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వికలాంగుల మహా గర్జనకు తరలిరండి..

- గర్జన మహాసభ కరపత్రాలు విడుదల..

**కోసిగి, మార్చి 5, ప్రభాతవార్త :** నేటి సమాజంలో అన్ని విధాలుగా వివక్షతకు గురవుతున్న వికలాంగులను సకలాంగులతో సమానంగా చూడాలన్న సదుద్ధేశ్యంతో గుంటూరులో తలపెట్టిన వికలాంగుల మహా గర్జనకు అందరు తరలి రావాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు దుర్గప్ప, ఎంఆర్‌పియస్ తాలుకా నాయకులు చింతకుంట నాగరాజు, మండల కన్వీనర్ సామేల్‌లు పిలుపు నిచ్చారు.. ఈ నెల 9వ తేదిన గుంటూరులో ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో తలపెట్టిన వికలాంగుల మహాగర్జన కరపత్రాలను వారు మంగళవారం విడుదల చేసారు.. అనంతరం కోసిగి వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కరపత్రాల విడుదల సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో బలహీన వర్గాల కంటే అత్యంత బలహీన వర్గమైన వికలాంగ వర్గం సంపూర్ణమైన, అభివృద్దే నిజమైన సమాజాభివృద్ది అని అన్నారు.. ముఖ్యంగా వికలాంగుల హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారంలో భాగస్వామ్య సాధన అనే లక్ష్యాలతో వికలాంగుల హక్కుల పోరాట సమితిని మందకృష్ణమాదిగ స్థాపించి వారి లక్ష్య సాధనకై దశల వారిగా అలుపెరుగని ఉద్యమం చేయడం జరిగిందన్నారు.. ఇందులో భాగంగా కొంత పురోగతిని సాధించడం జరిగిందని, అన్ని సమస్యలకు అంతిమ పరిష్కారం రాజ్యాధికారం సాధనే అనే విషయం తెలిసిందన్నారు.. దీంతో గతంలో ఉన్న రూ.200 వికలాంగుల పింఛన్ రూ.500లకు పెంచడం జరిగిందన్నారు. అంతేకాక వికలాంగుల పోరాట సమితి ఉద్యమంతో మరోసారి రూ.2వేల నుండి రూ.3 వేలకు పెంచడంలో వికలాంగుల పోరాటం ఫలితమిచ్చిందన్నారు.. ప్రస్తుతం రూ.6వేల పింఛన్‌తో పాటు ఉద్యోగ రోస్టర్ పాయింట్లు 10లోపు ఇవ్వాలని, ఇదే తమ అంతిమ లక్ష్యమైన రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధనకై విహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఈ నెల 9వ తేదిన జరిగే వికలాంగుల మహా గర్జనలో ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున ఈ మహాగర్జనకు విహెచ్‌పిఎస్ అనుబంధ విభాగాలు, గ్రామ కమిటీలు, డివిజన్, నియోజకవర్గ కమిటీలు, జిల్లా, రాష్ట్ర కమిటీల నాయకులు, విద్యార్థి, మహిళ, సాంస్కృతిక, ఉద్యోగ, యువజన విభాగాల కార్యకర్తలు, నాయకులు లక్షలాధి మంది హాజరై వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ కో కన్వీనర్ మొండి నరసింహులు, కోడి ఉరుకుందప్ప, నరసప్ప, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు తాయన్న, రవికుమార్, హనుమంతు, ఈరన్న, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, రఘువీరా తదితరులు పాల్గొన్నారు..

# చింతలచెరువు బీజేపీ నాయకుడు వైసీపీలో చేరిక

**చాగలమర్రి, మార్చి5, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు పసుపల రామనాథ్‌రెడ్డి బీజేపీని వీడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరడం జరిగింది.ఈయన కొంత కాలంగా బీజేపీ నేత భూమా కిషోర్‌రెడ్డి వెంట ముఖ్య అనుచరుడిగా ఉన్నారు.భూమా కిషోర్ రెడ్డి సోమవారం భారతీయ జనతా పార్టీని వీడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.భూమా కిషోర్‌రెడ్డి తాలుకాలో పర్యటిస్తున్నప్పుడు ఆయన వెంటే నడిచిన రామనాథ్‌రెడ్డి అన్ని విషయాల్లో చేదోడువాదోడుగా ఉన్నారు.భూమా కిషోర్‌రెడ్డి వెంట ఆయన అనుచర వర్గం కూడా తాలుకాలో వైసీపీలో తీర్థం పుచ్చుకోవడం జరిగింది.రామనాథ్‌రెడ్డి వైసీపీలో చేరిన సందర్భంగా ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో చింతలచెరువు గ్రామంలో వైసీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.భూమా కిషోర్‌రెడ్డి ఎలా నడుచుకుంటే ఆయన బాటలోనే తాము కూడా నడుస్తామని వైసీపీ ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన వారికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.రామనాథ్‌రెడ్డి వైసీపీలో చేరడం పట్ల చింతలచెరువు గ్రామంలో వైసీపీకి మరింత బలం చేకూరుతుందని ఆ గ్రామానికి చెందిన పలువురు తెలిపారు.

# బూత్‌ల పరిశీలన

**చాగలమర్రి, మార్చి5, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలో సమస్యాత్మకమైన బూత్‌లను పరిశీలించినట్లు నంద్యాల ఆర్డీవో మల్లికార్జునరెడ్డి తెలిపారు.మంగళవారం సమస్యాత్మక గ్రామాలైన గొడిగనూరు, నేలంపాడు, చిన్నవంగలి,ముత్యాలపాడు,శెట్టివీడు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఆర్డీవో మల్లికార్జునరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల డివిజన్ పరిధిలో 100 సమస్యాత్మక బూత్‌లను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు.సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతంలో గొడవలు జరిగిన బూత్‌లను కూడా సమస్యాత్మక గ్రామాలుగా గుర్తిస్తామన్నారు.అలాగే 90శాతం పైన ఓట్లు పోలైన బూత్‌లు,30శాతం కంటే తక్కువగా పోలైన బూత్‌లను కూడా సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించడం జరుగుతుందన్నారు.8 ఏళ్లు దాటిన వృద్దులకు,నడవలేని వికలాంగుల ఇంటి వద్దకే పోస్టల్ బ్యాలెట్‌తో బూత్ లెవల్ ఆఫీసర్,ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో వీడియోతో సహా ఓటునమోదు చేయించడం జరుగుతుందన్నారు.ఆయన వెంట తహసీల్దార్ వెంకటరమణమ్మ,డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్,వీఆర్వో వెంకట్రామిరెడ్డి,సర్వేయర్ మద్దిలేటి,ఇమాంబాషా,సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలింగ్ డిస్పాచ్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్

**పత్తికొండ,మార్చి 5,ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో మంగళవారం జిల్లా కలెక్టర్ సృజన,ఎస్పీ కృష్ణకాంత్‌లు పోలింగ్ డిస్పాచ్ సెంటర్‌ను పరిశీలించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ మెటీరియల్ డిస్పాచ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం పనితీరును కలెక్టర్,ఎస్పీ పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. అలాగే ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వహించాలని ఆదేశించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పత్తికొండ,మార్చి 5,ప్రభాతవార్త :** పట్టణంలోని రాజీవ్ నగర్,గాంధీనగర్,కొండగేరి,ఎస్‌సి కాలనీ,ఓల్డ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్,సవరమ్మ కాలనీ,యశోద టవర్స్ కాలనీలకు గడప గడపకు మన ప్రభుత్వం కింద రూ.1కోటి95లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు సిసిరోడ్డు,డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొమ్ము దీపిక,వైస్ సర్పంచ్ పల్లె కళావతి,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,ఎంపిపి నారాయణదాసు,వార్డుమెంబర్లు కాలాస్తి సుంకన్న,పాలభాషాలు హాజరయ్యారు. గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటించినప్పుడు ప్రజలు తెలియజేసిన అనేక సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆయా కాలనీల్లో సమస్యలు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు మెంబర్లు,ఎంపిటిసి సభ్యులు,వైసిపి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,మండల వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిణిగేరిలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**ఆస్పరి, మార్చి 5, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 7న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను పంచలింగేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన,రమాదేవి దంపతులు,గ్రామపెద్దల ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు చందు యూత్ ఆర్గనైజర్స్ ఓబులేషు,సూరి,గోవిందు, జనార్ధన్,రంగస్వామిలు తెలిపారు. ఈ సందర్బంగా మంగళవారం వారు మాట్లాడుతూ పంచలింగేశ్వర స్వామి ఉత్సవాల సందర్బంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలను అంపైర్ నిర్ణయం ప్రకారమే జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లు నేడు సాయంత్రం లోపు రూ.400లు ఎంట్రీఫీజు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.15,016లు,రెండో బహుమతి రూ.10,016,మూడో బహుమతి రూ.7,016,నాల్గో బహుమతి రూ.4,016లు అందచేయనున్నట్లు వారు తెలిపారు. వివరాలకై 9381986846,6300488255ను సంప్రదించాలన్నారు.

# దొంగతనం కేసులో నిందుతుడు అరెస్టు



**నందికొట్కూరు,మార్చి 5,ప్రభాతవార్త:** ఈ నెల 1వ తేదీన మిడుతూరు పోలీసు స్టేషన్ పరిదిలో జరిగిన దొంగతనం కేసులో షేక్ మహమ్మద్ హుశ్సేన్ అనే నిందుతుడిని అరెస్టు చేసి సొమ్మును రికవరీ చేసినట్లుగా రూరల్ సి.ఐ.ఓ.విజయబాస్కర్ తెలిపారు. మంగళవారం స్తానిక సి.ఐ. కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సి.ఐ.మాట్లాడుతు ఈనెల 2వ తేదీన షేక్ మహమ్మద్‌గౌస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారు, నగదు పోయినట్లుగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశ్శాల మేరకు ఆత్మకూరు డియస్పీ ఎ.శ్రీనువాసరావు పర్యవేక్షణలో ధర్యాప్తు చేస్తుండగా 5వ తేదీన అందిన సమాచారం మేరకు నిందుతుడు షేక్ మహమ్మద్‌హుశ్సేన్ నందికొట్కూరు మార్కెట్‌యార్డు వద్ద సిబ్బంది సహకారంతో ఉదయం 8.30కి వెళ్ళి నిందుతుడుని అరెస్టు చేసి అతని నుండి మొత్తం 11 తులాల బంగారు వస్తువులు, నగదు రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నట్లుగా సి.ఐ.తెలిపారు. వీటి విలువ సుమారు రూ.600.800 ఉంటుందని ఆయన తెలిపారు. నిందుతుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సి.ఐ.ఓ.విజయబాస్కర్‌ను, మిడుతూరు ఎస్సై ఎం.జగన్‌మోహన్‌ను, సిబ్బంది చెన్నయ్య, ఈశ్వర్, నాగార్జున, పరుశురామ్‌లను ఆత్మకూరు డి.యస్పీ.శ్రీనువాసరావు అభినంధించారు.

# ముస్లిం మైనారిటీల అభివృద్ధికి సహకారం అందిస్తాం

-బొమ్మనరవిరెడ్డి

**వెల్దుర్తి,మార్చి5,ప్రభాతవార్త :** ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి తెలిపారు.స్థానిక జామీయ మస్‌జిద్‌కు సంబంధించిన రెండు నూతన షాపుల ప్రారంభోత్సవానికై మంగళవారం మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముస్లిం సోదరులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు.రవిరెడ్డి చేతుల మీదుగా ఆ షాపులను ప్రారంభించారు.ముస్లిం పెద్దలు,మతగురువులతో కలిసి దువా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవిరెడ్డి మాట్లాడుతూ సిఎం జగనన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందాడన్నారు.వైకాపా ప్రభుత్వంలో ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతుండడంతో వారు సంతోషంలో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ముస్లిం మైనారిటీ మండల కన్వీనర్ గట్టుఆరిఫ్,ఇమామ్ తాజుద్దీన్‌ఖాద్రి,మౌజన్,వార్డుసభ్యులు షఫి,ఈదురుబాష,మజీద్ కమిటీ పెద్దలు,ముస్లిం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బండేగురుని రథోత్సవం... రమణీయం

**నందవరం, మార్చి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పులిచింత గ్రామంలో మంగళవారం 118వ బండేగురుస్వాములు రథోత్సవం రమణీయంగా జరుగుతుందని మఠం వ్యవస్థాపకుడు 5వ పీఠాధిపతి శ్రీ జయశంకర్‌స్వామి తెలిపారు. ఉదయం వేకువజామున 6 గంటల నుండి 8 గంటల వరకు మఠంలో పరమ పూజ్యశ్రీ వర బండే గురుమూర్తికి విభూతి, కుంకుమార్చన, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. గురుస్వామి పీఠాధిపతికి కర్నాటక భక్తులు చిల్లర నాణ్యాలతో తులాభారం నిర్వహించారు. తెలంగాణ, కర్నాటక మఠం భక్తులకు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామంలో పురవీధుల గుండా పల్లకీ సేవ, నందికోలు 6 గంటలకు రథోత్సవం, రాత్రి 10 గంటలకు అఖండ భజన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు ఈకార్యక్రమంలో తన మన, ధన సేవలతో శ్రీ వర బండే గురువుల కృపకు పాత్రులు అవుతారని బండే గురుస్వామి గ్రామ సర్పంచ్ అక్కమ్మవ్వలు తెలిపారు.

# ఇందిరేశ్వరం గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా

: సర్పంచ్ ఏర్వ నారాయణ రెడ్డి

: చెంచు గూడెం లో గిరిజనుల తాగునీటి సమస్యకు పరిష్కారం

: చేతి పంపులు, బావుల మోటార్ల రిపేర్లపై నిమగ్నం

: వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడమే వైసిపి లక్ష్యం

: ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు పుష్కలంగా త్రాగునీరు.



**ఆత్మకూరు, మార్చి 5 ప్రభాత వార్త :** వేసవి కాలం దృష్ట్యా ఇందిరేశ్వరం గ్రామ ప్రజలకు ఏలాంటి త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని గ్రామ సర్పంచ్ ఎర్వ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ప్రభాత వార్త తో మాట్లాడుతూ.. గ్రామంలో త్రాగునీటి ఇక్కట్లను తొలగించేందుకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు బావులు, చేతి పంపులు మోటార్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా చెంచు కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో మొత్తం కొత్త పైప్ లైన్ లు తీసి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామన్నారు. అవసరమైన చోట ఎమ్మెల్యే శిల్పా చొరవతో నూతన బోర్లు, మోటార్లు సైతం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా చెంచులకోసం ప్రతి ఇంటికి జల జీవన్ మిషన్ పథకం క్రింద ఇంటింటికీ త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు. గ్రామ సర్పంచ్ కు అన్ని విధానాలుగా సహకరిస్తున్న ఎలక్ట్రీషియన్ బాణాల పవన్ కళ్యాణ్ ఆచారి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎలక్ట్రీషియన్ సర్పంచ్ కు చేదోడు వాదోడుగా ఉన్నారు. సర్పంచ్ పిలిచిన ప్రతి సారి దగ్గర ఉండి బాణాల పవన్ కళ్యాణ్ ఆచారి మోటార్లు, చేతి పంపులు, కుళాయి ట్యాప్ లు చేస్తూ గ్రామ ప్రజల సేవలో నిమగ్నమయ్యారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారుల పై మండిపడ్డ కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి



**బేతంచెర్ల,మార్చి5,ప్రభాతవార్త:**

నగర పంచాయతీ పరిధిలోని తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి కూడా పిలవాలనే విజ్ఞత అధికారులకు లేకపోవడం దారుణమని 6వ వార్డు కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి మంగళవారం మండిపడ్డారు.ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమ వార్డులో రూ.40లక్షలతో డిజిటల్ లైబ్రేరి పేరుతో నిర్మించిన నూతన భవనాన్ని ఆర్థిక మంత్రి,నగర పంచాయతీ చైర్మన్,ఇతర అధికార పార్టీ ప్రజాప్రతినిధులు,అధికారులు ఈనెల 4వ తేదిన ప్రారంభించారు.అయితే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులో కనీసం ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం కూడా లేకుండా అభివృద్ధి పనులను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ఇది అధికారుల నిర్లక్ష్యధోరణికి నిదర్శం కాదా అని ఆమె ప్రశ్నించారు.తమను తమ వార్డు ప్రజలు ఎన్నుకోవడం జరిగిందని ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు సక్రమించిన హక్కులను అధికారులు మారోమారు కాలరాయాలని చూస్తే ప్రజాస్వామ్యబద్దంగా పోరాడుతామని ఆమె హెచ్చరించారు.ఆమెతోపాటు టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా బసిరెడ్డి డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్ కార్యక్రమం



**నందికొట్కూరుటౌన్, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యనభ్యసించాలని, ఆ లక్ష్యం చేరుకోవడంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ నాగుల అంకన్న విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ డాక్టర్ నాగుల అంకన్న మాట్లాడుతూ విద్యా విధానంలో వచ్చే అధునాతన టెక్నాలజీని విద్యార్థులు అంది పుచ్చుకోవాలన్నారు. విద్య కేవలం సర్టిఫికెట్లకు పరిమితం కాకూడదని, విద్య అనేది ఒక ఆయుధమని, సమాజ శ్రేయస్సుకు విద్య ఎంతగానో తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధునాతన విద్యా విధానాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సినీ గేయాలకు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రీడలు, విద్యలో రాణించిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం డాక్టర్ నాగుల అంకన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధాకరరెడ్డి, కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధం రెడ్డి, కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జాన్ ఎలీసా బాబు, డైరెక్టర్లు సూదిరెడ్డి రమేష్‌రెడ్డి, పుల్యాల రామచంద్రారెడ్డి, రమేష్, శ్రీనాథ్, సరళాదేవి, సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి, నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీధర్, కౌన్సిలర్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల్లో చోరీ సొమ్మును రికవరీ చేసిన సూపర్ పోలీస్



**మిడుతూరు, మార్చి 5, ప్రభాతవార్త :** మండలంలోని తలముడిపి గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ సొమ్మును మూడు రోజుల్లో రికవరీ చేసి సూపర్ పోలీసులుగా అందరి ప్రశంసలు అందుకున్నారు. తలముడిపి గ్రామంలో ఈ నెల 1వ తేదీన షేక్ మహ్మద్‌గౌస్ ఇంట్లో 11 తులాల బంగారు, రూ.20వేల నగదు చోరీకి గురైంది. బాధితుడు 2వ తేదీన స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే సీఐ విజయభాస్కర్, ఎస్ఐ జగన్మోహన్ పోలీసు సిబ్బంది చెన్నయ్య, ఈశ్వర్, నాగార్జున, పరమేశ్వర్‌లు చాకచక్యంగా విచారణ జరిపారు. అందులో భాగంగా ఈనెల 5వ తేదీన నందికొట్కూరు మార్కెట్‌యార్డు వద్ద నిందితుడు షేక్ అహ్మద్ హుసేన్‌ను అదుపులోకి తీసుకుని చోరీకి గురైన రూ.6లక్షల విలువైన 11 తులాల సొమ్ము, రూ.20వేల నగదు రికవరీ చేసి సూపర్ పోలీసులుగా ప్రశంసలు అందుకున్నారు. డిఎస్‌పి శ్రీనివాసరావు వెంటనే సీఐ,ఎస్ఐ, పోలీసు సిబ్బంది చేసిన కృషిని అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

## శ్రీ పక్కీరప్పతాత ప్రథమ ఆరాధనోత్సవాలు

– వేడుకలకు హజరైన కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి



**కోడుమూరు, మార్చి 5, ప్రభాతవార్త :** పట్టణంలో శ్రీవల్లేలాంబదేవి సన్నిధి ఆవరణంలో ఏర్పాటైన శ్రీ పక్కీరప్పతాత ప్రథమ ఆరాధనోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సతీమణి శైలమ్మలు హజరయ్యారు. ఈ మహోత్సవ వేడుకలను వేదమంత్రోశ్చరణల మధ్య ఉత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు, ఆలయ కమిటి అధ్యక్షులు బరుసు రఘునాథ్‌రెడ్డి, స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, కోడుమూరు వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, వైసీపీ కన్వీనర్ రమేష్‌నాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు బి.వి క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, కరెంట్‌మల్లారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, మాదులు, లింగమయ్య, బొజ్జిరెడ్డి, సాలన్న పాల్గొన్నారు.

## ముస్లింల స్మశానవాటిక ప్రహరిగోడ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, మార్చి5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద గల ముస్లిం స్మశానవాటికకు రూ.22లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న ప్రహరిగోడ నిర్మాణానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్‌లు భూమిపూజ చేశారు. అవుకుమెట్ట వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి బనగానపల్లె పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం ఫాతేహాలు సమర్పించిన తరువాత శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ స్మశానవాటిక, ప్రహరిగోడ నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం నేడు భూమిపూజ నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈద్గా అన్యాక్రాంతం కాకుండా ప్రహరిగోడ నిర్మించడం జరిగిందన్నారు. రెండవసారి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన తరువాత రూ.69లక్షలతో మాసంబాషా సాహెబ్ కబర్‌స్థాన్ ప్రహరిగోడ నిర్మాణం రూ.35లక్షలతో ఇబాదత్ ఖానా, కొత్తపేట మర్కస్ మసీదు కొరకు ప్రభుత్వం భూమి కేటాయింపు ముస్లింల మదర్సా కొరకు 1.50ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపు, మాసంబాషా మజీద్‌కు సంబంధించి రూ.10లక్షలతో నూతనంగా నిర్మించిన నాలుగు షాపింగ్ కాంప్లెక్స్ లాంటి కార్యక్రమాలు అన్ని ముస్లింలు అడిగిందే తడువుగా చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీసీ జనార్దన్‌రెడ్డి 2014 సంవత్సరంలో ప్రజలు గెలిపిస్తే బనగానపల్లె పట్టణ ముస్లింల కొరకు ఏ ఒక్క పని కూడా చేయలేకపోయాడని ముస్లింల పై కపటప్రేమ చూపిస్తూ విషం చిమ్ముతున్నాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింల కొరకు చేపట్టిన కార్యక్రమాలన్ని కూడా గతంలో బీసీ జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎందుకు చేయలేకపోయాడు ముస్లింలకు సమాధానం చెప్పాలని ఆయన చెప్పారు. బనగానపల్లె పట్టణంలో ఎక్కువ శాతం ముస్లింల కుటుంబాలు ఉన్నాయని వారికి ప్రభుత్వం ఇచ్చే ప్రభుత్వ స్థలాన్ని అందించాలని తాను తలిస్తే ఎక్కడ కాటసాని రామిరెడ్డికి మంచి పేరు వస్తుందోనని కోర్టుకు వెళ్లి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడడం సమంజసంకాదని చెప్పారు. మరి నీకు ముస్లిం మైనార్టీల మీద నిజమైన ప్రేమ ఉంటే వారికి ఇచ్చే ఇంటి స్థలాల పై ఎందుకు కోర్టుకు వెళ్లావో ముస్లింలకే సమాధానం చెప్పాలన్నారు. అవుకు పట్టణంలో కూడా ముస్లింల స్మశానవాటిక ప్రహరిగోడ నిర్మాణానికి రూ.22లక్షలు కేటాయించడం జరిగిందని రేపే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. బనగానపల్లె స్మశానవాటికకు రూ.20లక్షలు మొదటి విడతగా కేటాయింపు చేయడం జరిగిందని విడతల వారిగా నిధులు కేటాయించి పూర్తిస్థాయి ప్రహరిగోడ నిర్మాణం చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి శివరామయ్య, బనగానపల్లె పంచాయతీ ఈవో ఖలీల్, భంభం సాహెబ్ కుమారులు ఘాజీ సాహెబ్, ఎంపిటిసి తాహేద్ ఉసేన్, డీలర్ మాబుసా, మర్కస్ మజీద్ అమీర్‌సాబ్, రిటైర్డ్ లెక్చరర్ బషీర్ అహమ్మద్, భానుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, కటిక సంఘం సభ్యులు కరీముల్లా, చక్రవర్తి, మహమ్మద్, ఫరూకీ, సునార్ ఆసిఫ్, సునార్ ఎగ్బాల్, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, వార్డుమెంబర్ జి.టి.వెంకటరామిరెడ్డి, జున్ను మాబుసా, సూరా కిషోర్, ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ ఖలీల్, 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, గౌండా వలి, ఆరిఫ్, అలీ ఉసేన్, టైలర్ ఖాజా ఉసేన్, గుడ్‌మార్నింగ్ హోటల్ అధినేత సజ్జాద్ ఉసేన్, ముర్తుజా, అబ్బాస్, సాబ్జాన్, మొహిదీ ఉసేన్, హాజీ ఉసేన్, అంజాద్ బాషా, రియల్‌ఎస్టేట్ బాషా, మెకానిక్ అబేద్, మెకానిక్ హైదర్, మెకానిక్ సయ్యద్, ఉసేన్, అమీర్, రామ చంద్రారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరుల పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 'ఆదర్శ'లో ఆరో తరగతికి ఆహ్వానం..

**కోసిగి, మార్చి 5, ప్రభాతవార్త :** "రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పలు విద్యా సంక్షేమ పథకాలను గ్రామీణా స్థాయిలో ఉండే పిల్లలకు కూడా అందాలనే దృఢ నిశ్చయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మోడల్ పాఠశాలలను ఆధునీకరించి ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవాల నుకునే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవకాశం కల్పించే దిశగా ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలు వరంగా మారాయి.. జిల్లా వ్యాప్తంగా 26 పాఠశాలలున్నాయి.. ప్రతి సంవత్సరం సుమారు 16 వందల మంది విద్యార్థులకు 6వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తున్నారు".

ఏటా ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలోను 80 నుంచి 100 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఏలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా చదువుకోవచ్చు.. కంప్యూటర్ ల్యాబ్, సైన్సు ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్స్, అత్యుత్తమ గ్రంధాలయాలు మరెన్నో సౌకర్యాలతో కూడిన ప్రత్యేక శిక్షణను పొందవచ్చు..

**అర్హతలు ఇవే:** 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5 తరగతులు చదివిన వారై ఉండాలి. ఓసీ, బీసీలకు చెందిన వారు 01-09-2012 నుంచి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే 01-09-2010 నుంచి 31-08-2014 మధ్య జన్మించి ఉండాలి..

**దరఖాస్తు చేసుకునే విధానం:-**

విద్యార్థులు ఏపి ఆన్‌లైన్ లేదా మీసేవా కేంద్రాల్లో, నెట్ బ్యాంకింగ్ లేదా క్రెడిట్‌కార్డులను ఉపయోగించి పేమెంట్ గేట్‌వే ద్వారా పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబరు కేటాయించబడుతుంది.. ఆ జనరల్ నెంబరు ఆధారంగా ఏదైని ఇంటర్‌నెట్ కేంద్రంలో "డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిఎస్ఈ.ఏపి.జిఓవి.ఇన్/ఏపిఎంఎస్.ఏపి.జివో వి.ఇన్" (ఆన్‌లైన్‌లో) దరఖాస్తులు చేసుకోవాలి.

**పరీక్ష రుసుము:-**

ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.. దరఖాస్తుతో పాటు ఆధార్, కులం, ఆదాయం, రేషన్‌కార్డు, ఒక పాస్‌ఫోటో, విద్యార్హత సర్టిఫికెట్, తదితర పత్రాలను ఆయా మండల కేంద్రాల్లో గల మోడల్‌స్కూల్‌లలో మార్చి 31వ తేది సాయంత్రం 5 గంటల లోగా అందజేయాలి..

**రిజర్వేషన్ల తీరు:-**

ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 29 శాతం ఇందులో 7 శాతం బీసీ-ఏలకు, 10 శాతం బీసీ-బి, ఒక్క శాతం బీసీ-సిలకు, 7 శాతం బీసీ-డిలకు, మిగిలిన 4 శాతం బీసీ-ఈలకు కేటాయింపులు ఉంటాయి.. ఇక దివ్యాంగులకు 3 శాతం, బాలికలకు 33.33 శాతం సీట్లను కెటాయించారు. నిర్ధేశించిన విభాగాల్లో అభ్యర్థులు లేకపోతే ఇతర గ్రూపుల నుంచి భర్తీ చేస్తారు. 50 శాతం సీట్లు ఇతర కులాలకు నిర్ధేశించారు.

**ఏప్రిల్ 21 ఆదివారం రాత పరీక్ష:-**

దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఆయా మండల కేంద్రాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఏప్రిల్ 21 ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. తెలుగు, ఆంగ్ల(ఇంగ్లీషు) మాధ్యమాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 5వ తరగతి సామర్థ్యానికి అనుగుణంగా తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్ల నైపుణ్యంపై 25 మార్కుల చొప్పున ఐచ్ఛిక పద్ధతిలో ప్రశ్నలు ఉంటాయి.. ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలను కల్పిస్తారు. ఓసీ, బీసీలకు కనీస అర్హత మార్కులు 35 కాగా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీస మార్కులు 30 తప్పక సాధించాల్సి ఉంటుంది..

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: సమీరారెడ్డి, ప్రిన్సిపల్, ఏపి మోడల్ స్కూల్, కోసిగి.

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించే దిశగా ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను నెలకొల్పింది. ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశం చక్కని అవకాశంగా విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. కోసిగి మోడల్ స్కూల్‌లో నూతన భవనాలు, విశాలమైన తరగతి గదులు, ఎన్నో మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగింది.. అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సౌకర్యాలే ఉండడంతో ఈ పాఠశాలలకు ఆదరణ పెరిగింది.. అందుకే గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలి...

## ఉపాధి సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

--ఉపాధి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన ఉపాధి సిబ్బంది..



**వెల్దుర్తి, మార్చి5, ప్రభాతవార్త :** ఉపాధి సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని టిఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరెడ్డి అన్నారు. సానిక ఉపాధి కార్యాలయం ఎదుట ఉపాధి సిబ్బంది ధరా ౨ నిర్వహించారు. ఈ సందర్బంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ డ్వామా సిబ్బంది యొక్క న్యాయమైన డిమాండ్స్‌ను నెరవేర్చుట విషయంలో అధికారులను పలుమార్లు విన్నవించినప్పటికి ప్రభుత్వం, అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వలన రాష్ట్ర జెఏపి పిలుపు మేరకు సమ్మె నోటీసు ఇచ్చామనా న్నరు. పిఆర్‌సి 23 శాతం అమలు చేయాలన్నారు. సిబ్బందందరికి గ్రేడ్స్ ఫిక్సేషన్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మిమ్మల్ని క్రమబద్దీకరణ చేస్తామన్నారు. ఇచ్చిన హామీని అమాలు చేయాలని వారు సిఎంను వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్, టిఏలు, సిఓలు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ప్రభుత్వ ఇంటి స్థలాలు పట్టాల పంపిణి చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, మార్చి5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ పొదుపు భవనంలో అవుకు పట్టణానికి చెందిన 262 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ ఇంటి స్థలాలు పట్టాలు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అవుకు పట్టణంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంలో వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. అవుకు పట్టణంలోని 262 మంది పేదలకు ఇంటి స్థలాలు అందించడం జరిగిందని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల తహసీల్దార్ ప్రసాద్‌బాబు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి పోషకవిలువతో కూడిన ఆహారాన్ని అందించండి

**కర్నూలు విద్య, మార్చి 5, ప్రభాతవార్త:** సిల్వర్ జూబ్లీ కళాశాలలో చదువుతున్న విద్యార్థలకు ప్రభుత్వం సివిల్ సప్లయి డిపార్టుమెంటు ద్వారా సరఫరా చేసే బియ్యం కేజి రూ.1/ చొప్పున అందజేసే విధంగా జిఓ జారీచేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డా వివిఎస్ కుమార్ తెలిపారు. కలికిరి, కంచికచర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు సిల్వర్ జూబ్లీ కళాశాలకు 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి ఈ జిఓ అమలులోకి వస్తుందని తెలియజేశారు. ఈజిఓ రావడంతో ప్రస్తుత ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఎంతో కృషిచేశారని వారికి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ధన ్యవాదాలు తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ కృషి కూడ ఉందని హాస్టల్ డిప్యూటి వార్డన్ డా.జి.ఎల్లాకృష్ణ తెలిపారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డా.ప్రసాద్‌రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించవచ్చని వారు తెలిపారు.

## మార్చి 9న ఛలో అమరావతి వికలాంగుల మహాగర్జన విజయవంతం చేయండి



**వెల్దుర్తి, మార్చి5, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ నాయకత్వంలో మార్చి9న ఛలో అమరావతి వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయాలని మ్మార్పీఎస్ కర్నూలు జిల్లాఅధ్యక్షులు రెడ్డిపోగుభాస్కర్, ఎంఎస్‌పి జిల్లాఅధ్యక్షులు సుభాష్‌చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వారు వెల్దుర్తి ఎస్సీ బాలుర వసతిగృహం ఆవరణలో మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ.6వేలు పెంపు, శారీరక వికలాంగుల రోస్టర్ 56ను, బదిరుల రోస్టర్31ని పదిలోపు మార్చుటకై ఈ వికలాంగుల మహాగర్జన కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల జిల్లాలోని వికలాంగులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాయకంటి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



**నందికొట్కూరు, మార్చి 5, ప్రభాతవార్త:** నందికొట్కూరు నుండి కర్నూలు రోడ్‌లోని అల్లూరు క్రాస్ వద్ద ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను పట్టుకున్నట్లుగా సెబ్ సి.ఐ. బి.సీతారామిరెడ్డి తెలిపారు. మంగళవరం రాబడిన సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా నందికొట్కూరుకు చెందిన కె.విజయకుమార్, తుగ్గలి మండలం రామలింగాయపల్లెకు చెందిన యు.హరిక్రిష్ణ అక్రమంగా తరలిస్తున్న 384టెట్రా ప్యాకెట్లు, కర్ణాటక మద్యం, ద్విచక్రవాహానాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడమైందని, వీటి విలువ రూ.20 వేలు ఉంటుందని సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా గ్రామానికి పశువైద్యాధికారిని నియమించండి



**వగరూరు(మంత్రాలయం), మార్చి 5, ప్రభాతవార్త:** మా గ్రామానికి పశువైద్యాధికారిని నియమంచి మా పశువుల ప్రాణాలను కాపాడాలని మండల పరిధిలోనివగరూరు గ్రామ రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వగరూరు గ్రామానికి చెందిన కురువ దస్తగిరి, అళ్ళప్ప. ఉరుకుందు, రంగన్న, రామాంజిని, వీరేష్, ఏసన్న, ఈరప్ప, వీరారెడ్డి తదితర సుమారు 20 మంది రైతులు పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురువ అళ్ళప్పఅనే రైతుకు చెందిన సుమారు 60,000 విలువచేసే ఎద్దు అనారోగ్యంతో సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. అదేవిధంగా కొంతమంది రైతులకు చెందిన ఎద్దులు, ఆవులు అనారోగ్యంతో గత నెలరోజుల వ్యవధిలోనే ఆరు పశువులు మృతి చెందినట్లు పేర్కొన్నారు. పశువైద్యాధికారులకు ఎన్నిమార్లు చెప్పినా సకాలంలో మా గ్రామానికి రావడం లేదని వెల్లడించారు. పశువైద్యాధికారులు మా గ్రామానికి రాకపోవడంతోనే రూ.లక్షలు విలువచేసే పశువులు మృత్యువాత పడినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామానికి నూతన పశువైద్యాధికారిని నియమించి పశువుల ప్రాణాలను కాపాడాలని కోరారు.

## సొంతింటి కల నెరవేర్చిన సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి



**నందికొట్కూరు, మార్చి 5, ప్రభాతవార్త:** పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త డా.దారా సుధీర్ తెలిపారు. మంగళవారం స్తానిక జైకిసాన్ పార్కులో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన పట్టణంలోని పలువార్డులకు చెందిన జగనన్న కాలనీలో ఇళ్ళ పట్టాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు జగనన్న పట్టాలు ఇవ్వడమే కాకుండా భవిషత్‌లో పేదలు ఇబ్బందులు పడకుండా సర్వహక్కులు కలిపిస్తూ రిజిస్ట్రేషన్ సైతం చేయించి ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేసిన ముఖ్యమంత్రి అని ఆయన అండగా నిలవాల్సిన భాధ్యత మనపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కో-ఆప్సన్ మెంబర్ శ్రీనువాసరెడ్డి, అబ్దుల్ గఫార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్, కౌన్సిలర్లు అబ్దుల్ హామీద్, పి.చాంద్‌బాష, అబ్దుల్ రవూఫ్, వైకాపా నాయకులు మందడి రవీంద్రారెడ్డి, రజనీకుమార్‌రెడ్డి, రమేష్, శాలిభాష, వి.ఆర్.శ్రీను, బ్రహ్మయ్యఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి



**కొత్తపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వర్షభావ పరిస్థితుల వల్ల కరువు తీవ్రత జిల్లాలో 29 మండలాలలోని 19 మండలలాలు తీవ్ర పరిస్థితులు ఉండగా కేవలం 6 మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి ఇంత వరకు నిధులు విడుదల చేయలేదని వెంటనే విడుదల చేయాలని ఏఐకెఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాలుకా కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ ఆధ్వర్యంలో సచివాలయాల అడ్మిన్లకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు నిత్యం సి.యం. మాది రైతు ప్రభుత్వం అంటు గొప్పలు చెప్పడమే కాని రైతులను పట్టించుకోలేదని, మోటార్లకు మీటర్లు బిగింపు ఉచిత విధ్యుత్‌ను దశలవారిగా ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రతి రైతుకు రూ.2లక్షలు రుణమాఫీ, కురువుప్రకటించిన మండలాలకు నిధులు విడుదల చేయాలి, భూయాజమాన్యం చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి వంటి సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమలింగం, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

**నంద్యాల, 05 మార్చి, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా పరిశ్రమల శాఖ, డీఆర్‌డీఏ, డీపీఓ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డీవీఎస్ఆర్.మూర్తి తెలిపారు. నంద్యాల పట్టణం రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో ఉదయం 10గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని సంబంధిత కులవృత్తిదారులందరూ హాజరు కావాలని కోరారు. స్వయం ఉపాధి ప్రాతిపదికన కుటుంబ ఆధారిత వ్యాపారాలలో నిమగ్నమైన చేతులు, పనిముట్లతో చేసే చేతివృత్తిదారుల కొరకు అవగాహన సదస్సు నిరవ్హించబడుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9492 689462 నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

**వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, కర్నూలు.**

**ప్రకటన**

అమీన అబ్బాస్ నగర్, వెంకట రమణ కాలనీ రైతు బజార్, కర్నూలులో ఒక (1) సూపర్ వైజరు పోస్టు ఖాళీ భర్తీ చేయుటకు ఇంటర్వ్యూ జరుగును. ఆసక్తి గల అభ్యర్థులు గజిటెడ్ అధికారి వారి సంతకంతో సర్టిఫికెట్స్ మరియు బయోడేటాను రెండు కాపీలను మూడు రోజులలో జిల్లా అగ్రి ట్రేడ్ & మార్కెటింగ్ అధికారి వారి కార్యాలయము నందు సమర్పించవలెను.

అర్హతలు: 1. ఏదైన డిగ్రీ సర్టిఫికేట్ 2. వయస్సు పరిమితి 34 సం॥లు
3. అవసరమైన కుల ధృవీకరణ పత్రము
4. అనుభవము ఉన్న వారు అనుభవ పత్రము
5. కంప్యూటర్‌కు సంబంధించిన సర్టిఫికేట్లు 6.ఆధార్ కార్డు

అపాయింట్‌మెంటు కాంట్రాక్ట్ బేసిస్ ప్రకారము జరుగును. ప్రభుత్వము నిర్ణయించిన వేతనం రూ॥ 15,000/-, వివరములకు జిల్లా అగ్రి ట్రేడ్ & మార్కెటింగ్ అధికారి వారి కార్యాలయము నందు సంప్రదించగలరు.

– జాయింట్ కలెక్టర్, కర్నూలు.

# రావణ వాహనంపై భక్తులకు దర్శనం



శ్రీశైలంప్రాజెక్టు,మార్చి05,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆరవ రోజైన మంగళవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు,పంచావర ణార్చనలు,జపానుష్టానాలు,నిత్యహవనాలు,రుద్రహోమం,చండీహోమం,కార్యక్రమాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు,జపానుష్టానాలు,రుద్రపారాయణలు హోమాలు జరిపించబడ్డాయి. ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా మంగళవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడింది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారం మండపంలో రావణ వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి.తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరిగింది.ఈగ్రామోత్సవంలో నాధస్వరం,కోలాటం, చెక్కభజన,రాజుభటులవేషాలు,కేరళ చండీమేళం,కొమ్ముకొయ్య నృత్యం,ముంభాయ్ డొల్ ధాషా,మహిళ వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన,పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన,కాళికా నృత్యం,జాంజ్‌పథక్,జానపద పగటి వేషాలు,గొరవనృత్యం,బుట్టబొమ్మలు,తప్పెటచిందు,బీరప్పడోలు, నందికోలసేవ,ఢమరకం,చిడతలు,శంఖం,పిల్లనగ్రోని,డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం,గంగధర మండపం మీదుగా నందిమండపం,బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు కొనసాగింది.రావణ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా వీక్షించి మురిసిపోయారు.గ్రామొత్సవంలో కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు దంపతులు,ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,అధికారులు,అర్చకస్వాములు,భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు వైసీపీకి మాత్రమే ఉంది : ఎమ్మెల్యే కాటసాని



కొలిమిగుండ్ల,మార్చి5,ప్రభాతవార్త: రాష్ట్రంలో రూ.2.53లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లోకి నేరుగా పంపించి రాష్ట్ర ప్రజలను అన్ని విధాలా ఆదుకున్న వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయిసదన్ ఆడిటోరియంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం అవగాహన కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సచివాలయ కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు,గృహసారథులకు వైసీపీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి అనే అంశాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు మాట్లాడుతూ పొరపాటునో,గ్రహపాటునో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిగా ఆగిపోతాయని ప్రజలను హెచ్చరించారు.45 సంవత్సరాల రాజకీయ జీవితం,14 సంవత్సరాలు ముఖ్యమంత్రి అని చెప్పుకునే చంద్రబాబుకు తన హయాంలో ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఏమాత్రం రాలేదని విమర్శించారు.పై పెచ్చు వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు మంచి చేస్తుంటే దాన్ని న్యాయస్థానాలకు వెళ్లి అడ్డుకుంటున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు.ఇటువంటి వ్యక్తి రేపు అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమాత్రం మంచి చేయడని విమర్శించారు.అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే కోర్టుకు వెళ్లారని,భూపంపిణీకి,ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఎన్నో విధాలుగా అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు.తమ అధినాయకుడి మాదిరే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సైతం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే కాటసాని విమర్శించారు.కొలిమిగుండ్ల మండలంలో భూపంపిణీ,బనగానపల్లె పట్టణంలో ఇళ్ల స్థలాల పంపిణీ అడ్డుకున్న ఘనత బీసీ జనార్ధన్‌రెడ్డిదేనని విమర్శించారు.రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి జరగనంత మేలు బనగానపల్లె నియోజకవర్గానికి జరిగిందని నియోజకవర్గంలో రూ.1646కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి అందించడం జరిగిందని ఎమ్మెల్యే కాటసాని వివరించారు.తేదేపా హయాంలో స్వార్థపూరిత పథకాలు,అభివృద్ధి పేరుతో దోపిడీ చేశారని ఘాటుగా విమర్శించారు.ఇంత మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటువేసి రుణం తీర్చుకోవాలని ప్రజలను కోరారు.అనంతరం స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన లబ్దిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సత్తిగారి రామిరెడ్డి,లాయర్ మహేశ్వరరెడ్డి,జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి,జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ కోవెలకుంట్ల సూర్యనారాయణరెడ్డి,కొలిమిగుండ్ల వైఎస్సార్‌సీపీ యువనేత పేరం నందకిషోర్‌రెడ్డి,పేరం సూర్యనారాయణరెడ్డి,అబ్దుల్లాపురం నారాయణరెడ్డి,కొండయ్య గౌడ్,బిగాల వెంకటసుబ్బయ్య,ఎంపిడివో సాయికృష్ణ,ఆయా గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



ఎమ్మిగనూరు క్రైం, మార్చి 05 ప్రభాతవార్త: రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో పోలింగ్ బూత్‌లను, ఎన్నికల సామాగ్రి భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌లు మంగళవారం పరిశీలించారు. అనంతరం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతమైన వెంకటాపురం కాలనీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు యొక్క విలువ గురించి వివరిస్తూ , ఎన్నికల సమయంలో ఓటు హక్కుకు ఎవరు కూడా భంగం కలింగించరాదన్నారు. ఎక్కడైనా సమస్యాత్మక కేంద్రాలు ఉంటే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అక్కడ ముందుస్తు భద్రతా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. వెంకటాపురం కాలనీలో ఈ మధ్య కాలంలో హత్యాయత్నం సంఘటన జరిగినందున ఈ కాలనీ సమస్యాత్మక కాలనీగా గుర్తించి ఈ పోలింగ్ బూత్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. కావున ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, మునిసిపల్ కమిషనర్ గంగి రెడ్డి, డిఎస్పీ సీతారామయ్య, సిఐ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబువస్తేనే మీ పిల్లల భవిషత్తుకు గ్యారెంటీ -బిసి



కోవెలకుంట్ల,మార్చి 5,ప్రభాతవార్త : రాష్ట్ర భవిషత్తు, మీ పిల్లల బంగారు భవిషత్తు చంద్రబాబుతోనే సాద్యము అవుతుందని బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బాబు షూర్టి భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమములో బాగంగా రెండవ రోజు కూడ కోవెలకుంట్లలోని స్వామి నగరు కాలనీలో సాగింది. ఈసందర్బముగా కాలనీ వాసులు అయనకు స్వచ్చందముగా ఘన స్వాగతము పలికారు. బారీ గజమాలలతో పాటు పూల వర్షము కురిపించారు.ఈసందర్బముగా అయన ఇంటింటికి తిరుగుతూ మీ పిల్లల బంగారు భవిషత్తు 5సంవత్సరాల పాటు కుప్పతొట్టిలో పడివేశారని చెప్పారు. మీరు రెక్కలు ముక్కలు చేసుకుని మీ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే ఒక్కరికి కూడా గవర్నమెంటు పోస్టు కాని ప్రవేటు ఫ్యాక్టరీలో గాని ఉద్యోగముఎ రాక పోయే ఉన్న ప్యాక్టరీలు, కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలి పోయే అందుకు మీ పిల్లల బంగారు భవిషత్తు బాగుండాలంటే తెలుగు దేశం పార్టిని అదరించాలని కోరారు. అప్పుడే ఈ రాష్ట్ర భవిషత్తుతో పాటు మన పిల్లల భవిషత్తుకు చంద్రబాబు గ్యారెంటీ ఇస్తున్నాడని చెప్పారు. మీరందరు అశీర్వదిస్తే మీకు అర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణము 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500బ్యాంకు ఖాతాలో జమ, అలాగే అమ్మకు వందన అనే పథకము కింద షరతలు లేకుండా మీఇంట్లో ఎంత మంది ఉంటే అందరికి రూ 15000అలాగే ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, రైతకులు రూ 20000, నిరుద్యోగులకు నెలకు 3000అందించడము జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో బవిప్రసాదరెడ్డి, గడ్డంనాగేశ్వరరెడ్డి ఎరుక సంఘం జిల్లా ఉపాద య్క్షులుపెనుగొండ రాజశేఖరు, సౌదరదిన్నె బండ్ల దస్తగిరి, మురళీ, గడ్డం అమరనాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 1,435 మంది విద్యార్థులు గైర్హాజరు



నంద్యాల విద్య, మార్చి 5, ప్రభాతవార్త: ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మంగళవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు కర్నూలు జిల్లా ఆర్ఐఓ ఎస్ఎస్వీ గురువయ్యశెట్టి, నంద్యాల డివిఈఓ సునీతలు తెలిపారు. ఇంగ్లీషు పరీక్షలో రెండు జిల్లాలు కలిపి 1,435 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయినట్లు వివరించారు. కర్నూలు జిల్లాలో 20,927 మంది విద్యార్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 20,114 మంది పరీక్షలకు హాజరయ్యారు. 813 మంది విద్యారు ్థలు గైర్హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో రెగ్యులర్ ఒకేషనల్ విద్యార్థులు 11,251 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా అందులో 10,629 మంది హాజర్యారు. 622 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టిస్‌లు జరగలేదు. పరీక్షా కేంద్రాలను అధికారులతో పాటు సిట్టింగ్‌స్క్వాడ్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టారు.

# కర్నూలును నిజమైన స్మార్ట్ సిటి చేస్తా - టీజీ భరత్



కర్నూలు న్యూసిటి, మార్చి 5, ప్రభాతవార్త: కర్నూలు నగరాన్ని నిజమైన స్మార్ట్ సిటి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని 13వ వార్డు పరిధిలోని బంగారుపేట, విటల్‌నగర్‌లో టిజి భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి పార్టీ సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోతో పాటు ఆయన స్వయంగా రూపొందించిన సిక్స్ గ్యారెంటి పథకాల కరపత్రాలను అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈసందర్భంగా ప్రజలు స్థానికంగా ఉన్న ఇళ్లసమస్యలు, డ్రైనేజీ, తాగునీటి, విద్యుత్ సమస్యలను ఆయనతో మొరపెట్టుకున్నారు. అనంతరం టీజీ మాట్లాడుతూ ఈప్రభుత ్వంలో అన్ని సమస్యలే ఉన్నాయన్నారు. కర్నూలు నగరంలో ఏ వీధికి వెళ్లినా ప్రజలు ఏదోఒక సమస్య చెబుతున్నారన్నారు. నగరం మొత్తం పర్యటించి 6 గ్యారెంటీలతో మేనిఫెస్టోను తయారుచేసినట్లు భరత్ తెలిపారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఈసిక్స్ గ్యారెంటీలను తప్పక అమలుచేస్తానని హామి ఇచ్చారు. నగరాన్ని నిజమైన స్మార్ట్‌సిటి తాను చేస్తానన్నారు. ప్రజలందరు టిడిపిని గెలిపించాలని భరత్ కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీనివాసరెడ్డి, విఠలశెట్టి, సురేష్, సురేంద్ర శివరాం, భాస్కర్, ఎలియా, శేఖర్, నవీన్, రవి, ఎల్లయ్య, షాషా, మధు, రేష్మా, నాగరాజు, బజారి పురుశోత్తమ్, జనసేన కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు వస్తేనే తలరాతలు మారుతాయి

### - టీడీపీ యువనాయకుడు కోట్ల రాఘవేంద్రారెడ్డి



బేతంచెర్ల,మార్చి5,ప్రభాతవార్త: రాష్ట్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వస్తేనే ప్రజల తలరాతలు మారుతాయని డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి కుమారుడు,టీడీపీ యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల కనీ ్వనర్ యల్ల నాగయ్య,పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి,నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా బాబు షూ ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలోని పథకాలను వివరించడం జరిగింది.ప్రస్తుతం రాష్ట్రంలో పాలన సక్రమంగాలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని వీటిని చక్కబెట్టేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికే సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ప్రతిఒక్కరు కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ముందుగా గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.ఆయా కార్యక్రమాల్లో ఎరుకలి చెరువు శివ,న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి,భట్టు శ్రీనివాసులు,టీడీపీ నాయకులు పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వరరెడ్డి,ఏ.వి.సుబ్బారెడ్డి,కె.వి.సుబ్బారెడ్డి,భూపాల్‌రెడ్డి,మోహన్‌గౌడ్ ,సర్పంచ్‌లు శ్రీనివాసుల యాదవ్,నాగరాజు,జనసేన నాయకులు చల్లా మద్దిలేటిస్వామి,పలువురు టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగంటిలో శివరాత్రి ఉత్సవాలను సజావుగా నిర్వహించాలి - ఎమ్మెల్యే



బనగానపల్లె,మార్చి5,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో రానున్న శివరాత్రి మహోత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వివిధ శాఖల అధికారులకు సూచించారు.బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ యాగంటి శివరాత్రి ఉత్సవాలకు కర్నాటక,తెలంగాణ ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివసా ్తరని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా దేవాలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత వచ్చే భక్తులకు మౌలిక వసతులు,రవాణా సౌకర్యం,పోలీసుల వారి సహాయ సహకారాలు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే స్వామివారి లడ్డూ ప్రసాదం నాణ్యతగా తయారుచేయించి భక్తులకు అందుబాటులో ఉంచాలని ఇందులో ఎలాంటి రాజీ ధోరణి ఉండరాదని తెలిపారు.చీఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా పాండురంగారెడ్డిని నియమించారు.ఈ ప్రత్యేక సమావేశంలో ఎంపిడివో ఏ.శివరామయ్య,తహసీల్దార్ రవీంద్రారెడ్డి,ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ఎస్ఐ రామిరెడ్డి,ఫైర్ ఆఫీసర్ నరసింహులు,విద్యుత్ ఏఈ శ్రీనివాసులు,గ్రామీణ నీటిపారుదలశాఖ ఏఈ సాయికృష్ణ,ఆర్టీసీ అధికారులు,వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో ప్రతి ఇంటికి గోరుకల్లు రిజర్వాయర్ నీరు

### - భారీ ర్యాలీతో గంగమ్మకు పూజలు నిర్వహించిన మహిళలు



బేతంచెర్ల,మార్చి5,ప్రభాతవార్త: నియోజకవర్గంలో నీటి ఎద్దడిని తీర్చేందుకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో చేపట్టిన రూ.351కోట్ల గోరుకల్లు రిజర్వాయర్ నుండి వాటర్‌గ్రిడ్ ద్వారా అందిస్తున్న నీరు రెండు రోజుల్లో పట్టణంలో ఉన్న ప్రతి ఇంటికి చేరుతుందని నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డిలు అన్నారు.పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న సంపు వద్దకు మహిళలు భారీ ర్యాలీగా చేరుకుని గంగమ్మకు పూజలు నిర్వహించారు.అనంతరం సంపులోని తుంగభద్ర,కృష్ణ జలాలను నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు,వేదపండితులు,ప్రజాప్రతినిధులు,మహిళలు కలిసి విడుదల చేయడం జరిగింది.దీంతో పట్టణంలోని పలు కాలనీలకు గోరుకల్లు రిజర్వాయర్ నీళ్లు సరఫరా మొదలైందని రేపటిలోగా పట్టణంలోని ప్రతి ఇంటికి ఈ నీరు అందుతుందని వారు తెలిపారు.ప్రస్తుతం సరఫరా అవుతున్న నీటిని మూడు రోజులపాటు వేడి చేసుకుని తాగాలని సూచించడం జరిగింది.ఎన్నో ఏళ్లుగా బేతంచెర్లలో నానాటికి తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో ప్రారంభమైన ఈ పథకం బేతంచెర్ల ప్రజల చిరకాల స్వప్నమని వారన్నారు.ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ఈ పథకం ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందని త్వరలోనే నియోజకవర్గంలోని మిగిలిన మండలాలకు కూడా గోరుకల్లు నీరు అందుతుందని వారన్నారు.ప్రజల కోసం అనునిత్యం పనిచేసే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పొదుపు మహిళలు,కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు ,వైసీపీ నాయకులు చింతల నాగిరెడ్డి,సురేంద్రనాథ్‌రెడ్డి,గూని నాగరాజు,ఖాజా ఉసేన్,మురళీకృష్ణ,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు,అక్రమ మద్యం రవాణాపై పగడ్బందీ చర్యలు చేపట్టాలి



మాధవరం(మంత్రాలయం),మార్చి 5,ప్రభాతవార్త:సార్వత్రిక ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించడంతో అంతర్రాష్ట్ర చెక్ పోస్టలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు పగడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా చెక్‌పోస్ట్‌ల మీదుగా జరిగే డబ్బు,అక్రమ మద్యం కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.చెక్‌పోస్ట్ మీదుగా తిరిగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.చెక్‌పోస్ట్‌లలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పటిష్టం చేయాలన్నారు.పగడ్బందీగా వాహనాలుతనిఖీ చేయాలని సూచించారు.వీరివెంట ఎమ్మిగనూరు డిఎస్‌పి సీతారామయ్య,ఎస్‌బి సిఐ శ్రీనివాస్‌రెడ్డి,మంత్రాలయం, కోసిగి సిఐలు ఎరిషావలి,ప్రసాద్ ఎస్ఐలు గోపినాథ్,కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు



మంత్రాలయం,మార్చి 5,ప్రభాతవార్త:రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న సెక్టోరల్ అధికారులు,పోలిస్ అధికారులు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహించరాదని,నిర్లక్ష్యం వహిస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సృజన,ఎస్‌పి కృష్ణకాంత్‌లు అన్నారు.మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఉన్న స్ట్రాంగ్‌రూం,అదేవిధంగా మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రా ్ంగ్ రూం నుండి ఈవిఎంలను సకాలంలో ఆయా గ్రామాలకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మధ్యాహ్నం 1:30 లోపు వాటిని పంపే ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం అధికారులకు తగిన సలహాలు,సూచనలు తెలియజేశారు.కాబట్టి ఎవరుకూడా ఎన్నికల విధులపై నిర్లక్ష ్యం వహించరాదన్నారు.వీరివెంట డిఎస్‌పి సీతారామయ్య,సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ,ఆర్‌ఓ మురళి,సిఐ ఎరిషావలి,ఎస్ఐ గోపినాథ్,మంత్రాలయం తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి, కౌతాళం తహశిల్దార్ అలెగ్జాండర్,ఎంపిడిఓ మునెప్ప,మండల సర్వేయర్ వాహిద్,సెక్టోరల్ అధికారి లాల్‌కృష్ణయ్య,ఈఓటి శశిశేఖర్,విఆర్‌ఓలు భీమన్నగౌడ్,సాయినవ్య తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై సెబ్ అధికారులు తనిఖీలు



ఎమ్మిగనూరు క్రైం,మార్చి 05 ప్రభాతవార్త:గత కొన్ని నెలలెగా మంత్రాలయం నియోజకవర్గం నుంచి ఇతర ప్రాంతాలకు యదేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై సెబ్ అధికారులు ఉక్కుపాదం మోపింది. మంత్రాలయం నియోజకవర్గంలో పెద్దఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న విషయం సంబంధిత అధికారులకు తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో నూతనంగా భాద్యతలు చేపట్టిన సెబ్ సిఐ భార్గవ్ రెడ్డి మంగళవారం మంత్రాలయం నియోజవర్గంలోని చెట్నపల్లి గ్రామ సమీపంలో తనిఖీలు చేపట్టి పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌ను సీజ్ చేశారు. ఈదాడులకు సంబంధించిన వివరాలను మంగళవారం సెబ్ కార్యాలయం నందు సెబ్ సిఐ భార్గవ్ రెడ్డి వెల్లడించారు. జిల్లా ఎస్పి కృష్ణకాంత్, ఆడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు,సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ అదేశాల మేరకు రాత్రి సమయంలో ఈ దాడులు చేయడం జరిగిందన్నారు. కౌతాళం మండలం గుడికంబాళి నుంచి అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్నట్లు గుర్తించి విచారించగా వారు నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో ఉన్నతాధికారులకు నివేదిక పంపడంతో అధికారుల ఆదేశాల మేరకుఅక్రమ రవాణ కింద కేసు నమోదు చేసి జరిమాన విధించడం జరిగింది. అదేవిధంగా మరో ట్రాక్టర్‌ను కూడ స్వాధీనం చేసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా నది నుంచి రవాణా చేస్తున్నందున అక్కడికక్కడే జరిమాన విధించి వసూళ్ల చేయడం జరిగిందన్నారు. ఇసుక రవాణాకు పూర్తిస్థాయి అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేసినా, సామర్థ్యానికి మించిన బరువుతో వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి05,పభాతవార్త : శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోహోత్సవాలను పురస్కరించుకోని ఐదవ రోజు మంగళవారంనాడు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి,కార్యనిర్వహణాదికారి ఎ.వెంకటేశు ఈ పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది.కాగా ఈ సమర ్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు,అర్చకస్వాములు,వేదపండింతులు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం అధికారులకు సంప్రదాయాన్ని అనుసరించి వారికి స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సంకల్పం పఠించబడింది.ఆ తరువాత పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు,అర్చకస్వాములు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి సంప్రదాయబద్దంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి.ఈ సందర్భంగా ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి మాట్లడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈఓ వెంకటేశ్ మాట్లడుతూ ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కాణిపాకం దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి పలువురు అధికారులు,వైదిక సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి వేదపండితులు వేధశీర్వచనం వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదాలు అందించారు.తదుపరి వారికి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

